ప్రశాంతంగా పోలింగ్

- ఉదయం నుంచే బారులు
- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- ఉత్సాహంగా ఓటు వేసిన నూతన ఓటర్లు

బోథ్: నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ 82.93 శాతం నమోదైంది. ఇంకా పలు కేంద్రాల్లో పోలింగ్ కొనసాగింది. మండలంలో ఉన్న 49 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పరుపుల పల్లె గ్రామస్తులకు పార్డి(కె)లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఆదివాసీలు ఇబ్బంది పడ్డారు. ఆటోల్లో, కాలినడకన వచ్చి ఓటు వేశారు. ఆయా గ్రామాల్లో వృద్ధులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. మండలంలోని ఘన్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావ్ తన కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ బోథ్ మండలంలో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ఇచ్చోడ: ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగు కేంద్రాల వద్దకు తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. జున్ని పోలింగ్ కేంద్రంలో 15 నిమిషాల పాటు ఈవీఎం మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్ నిలిచి పోయింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఎన్నికల పరిశీలకులు ప్రజ్ఞాకాంత్ పోలింగ్ సరళిని పరిశీలించారు. నూతన ఓటర్లు ఉత్సహంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. మాదపూర్ పోలింగ్ కేంద్రంలో ఓటర్లు బారులు తీరారు.

సిరికొండ: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నూతన ఓటర్లు ఉత్సహంగా ఓటు వేశారు. సాయంత్రం పొద్దుపోయే దాక పోలింగ్ సాగింది.

తలమడుగు: మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 70శాతం పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు. తలమడుగు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్‌జాదవ్ పోలింగ్ సరళిని పరిశీలించారు.


తలమడుగు: ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. తాంసి మండలంలో సాయంత్రం 5 గంటల వరకు 78 శాతం పోలింగ్ నమోదు కాగా.. భీంపూర్ మండలంలో 72 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. దివ్యాంగులను ప్రత్యేక వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మండల కేంద్రంతో పాటు బండల్‌నాగాపూర్ గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా పోలింగ్ కొనసాగింది. సాయంత్రం ఐదు గంటల అనంతరం గేట్లను మూసివేశారు.

గుడిహత్నూర్: మండల వ్యాప్తంగా 80 శాతం పోలింగ్ నమోదైంది. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. మహారాష్ట్రకు చెందిన 700 మంది పోలీసులు సైతం పోలింగ్ విధుల్లో పాల్గొన్నట్లు ఇక్కడ విధుల్లో పాల్గొన్న సిబ్బంది తెలిపారు.


తలమడుగు: రుయ్యాడిలో ఓటుహక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

నేరడిగొండ: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలో కుమారి, తేజాపూర్ గ్రామాల్లో ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎస్సై సాయన్న బందోబస్తు చేపట్టారు.

బజార్‌హత్నూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పిస్తేనే పోలింగ్‌లో పాల్గొంటామని గ్రామస్తులు ఆందోళన చేయడంతో తహసీల్దార్ శంకర్ గ్రామానికి చేరుకుని కలెక్టర్ రాహుల్ రాజ్‌తో మాట్లాడించి, రోడ్డు సౌకర్యంతో పాటు వసతులు కల్పిస్తామని రాత పూర్వకంగా హామీ ఇవ్వడంతో ఓటు వేశారు.


తాంసి: వడ్డాడిలో..


సిరికొండ: రాత్రి సమయంలో కూడా బారులు


బోథ్: ఓటు వేసిన యువకులు


నేరడిగొండ: కొర్టికల్ పోలింగ్ కేంద్రం వద్ద కూర్చున్న మహిళలు


బోథ్: ఈవీఎంలను తరలిస్తున్న సిబ్బంది


ఇచ్చోడ: ఓటేసిన వృద్ధురాలు


ఇచ్చోడ: మొదటి సారి ఓటు వేసిన యువత


ఇచ్చోడలో..


సిరికొండ: ఓటు వేసిన నూతన ఓటర్లు


నేరడిగొండ: కుమారి ఆదర్శ పోలింగ్ కేంద్రం


గుడిహత్నూర్: మన్నూర్‌లో బారులు తీరిన ఓటర్లు


గుడిహత్నూర్: ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్‌జాదవ్


నేరడిగొండ: వడూర్‌లో వృద్ధురాలిని వీల్‌చైర్‌పై తీసుకువస్తున్న పోలింగ్ సిబ్బంది


బజార్‌హత్నూర్: కొత్తపల్లి గ్రామస్తులకు రాతపూర్వక హామీ ఇస్తున్న తహసీల్దార్ శంకర్

నడుచుకుంటూ వెళ్లి.. ఓటు వేసి


నడుచుకుంటు వెళ్తున్న ఓటర్లు

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గిరిజన గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అంబుగాం, లీమ్‌గూడ గ్రామాల పోలింగ్‌స్టేషన్ పరిధిలో ఉన్న అట్నంగూడ, వామన్‌నగర్ ప్రజలు కాలినడకన నడుచుకుంటూ వచ్చి ఓటు వేశారు. భీంపూర్ మండలంలోని కమట్‌వాడ పోలింగ్ కేంద్రంలో గోవింద్‌పూర్, జెండాగూడ, రాజుల్‌వాడీ గ్రామస్తులు కరంజి(టి), కరన్‌వాడీ గ్రామస్తులు టెక్డిరాంపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. సరైన వాహనాల సదుపాయం లేక ఓటర్లు ఇబ్బందులు పడుతూ.. కాలినడక వచ్చి ఓటు వేశారు.

రాత్రి వరకు పోలింగ్


రాత్రి పోలింగ్ కేంద్రం ఎదుట ఓటర్లు క్యూ

జైనథ్: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని గూడ గ్రామం 36వ నంబరు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ రాత్రి వరకు కొనసాగింది. గ్రామంలో మొత్తం 970 ఓట్లు ఉండగా.. సాయంత్రం 5గంటల వరకు 700 మంది మాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 5 గంటల తరువాత కూడా ఓటు వేసేందుకు క్యూలో ఉండడంతో అధికారులు వారికి టోకెన్లు పంపిణీ చేశారు. దీంతో రాత్రి వరకు పోలింగ్ సాగింది.

ఆలయంపై అఖండ జ్యోతి


ఆలయంపై వెలుగుతున్న అఖండ జ్యోతి

జైనథ్: మండల కేంద్రంలోని అతి ప్రాచీన శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి ఆలయ శిఖరంపై అఖండ జ్యోతిని వెలిగించారు. ప్రతీ ఏటా రథోత్సవానికి ముందు రోజు రాత్రి అఖండ జ్యోతి వెలిగించడం ఆనవాయితీగా వస్తోంది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై జ్యోతిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను హనుమత్, గరుత్మంతుని రథాలపై ప్రతిష్ఠించి, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శుక్రవారం రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సజావుగా సాగిన పోలింగ్

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్‌రూరల్, మావల మండలాల్లో ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. వివిధ పట్టణాల్లో నివాసం ఉంటున్న ఓటర్లు వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు సొంత గ్రామాలకు చేరుకున్నారు. ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మధ్యాహ్నం వరకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మందకొడిగా సాగిన పోలింగ్, సాయంత్రం ఊపందుకుంది. కొన్ని కేంద్రాలో స్వల్ప ఘటనలు చోటుచేసుకోగా పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని సముదాయించారు.

బేల: మండలంలోని 41 పోలింగ్‌బూత్‌లలో 30,629 మంది ఓటర్లకు 26,736 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. దీంతో మొత్తంగా 87.28 శాతం పోలింగ్ నమోదైంది. కొబ్బాయి గ్రామంలోని పోలింగ్‌బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో ఆలస్యంగా 8:55 నిమిషాలకు పోలింగ్ ప్రారంభమైంది. కొన్ని కేంద్రాల్లో పోలింగ్ సాయంత్రం 6:10 నిమిషాలకు వరకు సాగింది. మండలంలోని చప్రాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మనోహర్ ఓటుహక్కు వినియోగించుకున్నారు.


నార్నూర్: దివాంగ్యురాలిని తీసుకువస్తున్న ఎన్నికల సిబ్బంది

జైనథ్: జైనథ్ మండలంలో 88.04 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 55 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. చిన్న చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగానే సాగింది. మండలంలో మొత్తం 38876 మంది ఓటర్లు ఉండగా.. 34229 మంది ఓటుహక్కును వినియోగింకున్నారు. ఈఏడాది ఏకంగా 8 శాతం పోలింగ్ పెరిగింది.

నార్నూర్: నార్నూర్, గాదిగూడ మండలాల్లో ఓటర్లు ఉదయం నుంచే బారులు తీరారు. నార్నూర్ మండలంలోని నాగల్‌కొండ, ఇలాయిజీనగర్ పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించాయి. నార్నూర్‌లో 22948 మంది ఓటర్లు ఉండగా.. 15818 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 76శాతం పోలింగ్ నమోదైంది. గాదిగూడ మండలంలో మొత్తం 15818 మంది ఓటర్లు ఉండగగా.. 11468 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 77 పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్‌లు తమ హక్కుహక్కును స్వగ్రామమైనా భీంపూర్‌లో వినియోగించుకున్నారు.


ఓటుహక్కు వినియోగించుకున్న మావల జెడ్పీటీసీ వనిత రాజేశ్వర్


జైనథ్: పెండల్‌వాడలో..


బేల: క్యూలైన్‌లో కింద కూర్చున్న ఓటర్లు

అన్నదమ్ములు.. అక్కాచెల్లెళ్లకు ఓట్ల పండగ

కైలాస్‌నగర్: ప్రజాస్వామ్య మనుగడకు ఓటే కీలకం. నేతల తలరాతలను మార్చగలిగే శక్తి వజ్రాయుధమైన ఆ ఓటుతోనే సాధ్యమవుతుంది. అంతటి కీలకమైన ఓటు హక్కును తొలిసారిగా వినియోగించుకోవడం ఓ ప్రత్యేకమైతే అందులో అక్కచెల్లెల్లు, అన్నదమ్ములు ఒకేసారి ఓటు హక్కును పొంది వినియోగించుకోవడం వారికి మరింత ప్రత్యేకతను చాటుతోంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గిరి ప్రగతి ఆశ్రమ బాలికల వసతి గృహంలోని పోలింగ్ కేంద్రంలో అక్కతమ్ముడైన బి.శ్లేషా, బి.విఘ్నేష్ రెడ్డి, అన్నదమ్ములు సి.విష్ణు వర్దన్, పూర్ణచందర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే న్యూహౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన ముగ్గురు అక్కచెల్లెల్లు ప్రభుత్వ డైట్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి ఓటును ఇలా సొదరి, సోదరుడితో కలిసి వినియోగించుకోవడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద సెల్ఫీలు తీసుకుని సందడి చేశారు.


తొలిసారి ఓటేసిన అక్కతమ్ముడు


తొలిసారి ఓటేసిన అక్క చెల్లెళ్లు

ఖానాపూర్ నియోజకవర్గంలో 77.46శాతం పోలింగ్

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 305 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 77.46 శాతం పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టిత బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ భొజ్జు, బీజేపీ రాథోడ్ రమేశ్, బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్‌లు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ఇంద్రవెల్లి: మండల వ్యాప్తంగా 74.69 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలోని ఈశ్వర్‌నగర్‌లో మొదటి ఓటింగ్ ప్రారంభం నుంచే ఈవీఎం మొరాయించడంతో గంట సేపు ఓటర్లు నిరీక్షించారు. హర్కపూర్ అంద్‌గూడలో కూడా మొరాయించడంతో రెండు గంటల పాటు క్యూలైన్‌లో ఇబ్బంది పడ్డారు. అధికారుల నిర్లక్ష్యంగానే ఈవీఎంలు మొరాయించాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సరళిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.


ఉట్నూర్‌రూరల్: శ్యాంపూర్, నాగాపూర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూ


ఇంద్రవెల్లి పోలింగ్‌కేంద్రం వద్ద బందోబస్తు


ఇంద్రవెల్లి: హీరపూర్‌లో ఓటర్ల క్యూ


పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జాన్సన్‌నాయక్

బోథ్ నియోజకవర్గం పోలింగ్ సరళి



ఇచ్చోడ: బోథ్ నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 80.01 శాతం పోలింగ్ నమోదైంది. 2,08,048 మంది ఓటర్లుకు.. 1,66,653 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో 81,383 మంది పురుషులు, 85,270 మంది మహిళలు ఓట్లను వినియోగించుకున్నారు. పురుష కంటే మహిళలే అధికంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ సాగింది ఇలా..

సమయం	పురుషులు	మహిళలు	మొత్తం	శాతం
9 గంటలకు	15,220	13,864	29,100	13.99
11 గంటలకు	34,774	35,219	69.993	32.68
1 గంటకు	49,705	57,593	1,07,298	51.52
3 గంటలకు	66,571	76,137	1,42,708	68.59
5 గంటలకు	80,308	81,951	1,62,225	77.99
7 గంటలకు	81,383	85,270	1,62,259	80.01

ఈవీఎంలు స్ట్రాంగ్ రూంకు తరలింపు

ఇచ్చోడ: బోథ్ నియోజకవర్గం ఈవీఎంలు సాయంత్రం ఎన్నికల సిబ్బంది ఆదిలాబాద్‌లోని స్ట్రాంగ్ రూంలకు తరలించారు. ఈవీఎంల తరలింపును పోలీస్, ఎన్నికల సిబ్బంది, బోథ్ అసెంబ్లీ ఎన్నికల రిట్నరింగ్ అధికారి చాహత్‌బాజ్‌పెయ్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలో టీటీడీసీలోని స్ట్రాంగ్ రూంలకు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు.